# Sadguru Sri Nannagaru



# CHANTINGS AND TEACHINGS

# YOUTUBE LINKS

- సద్గురు శ్రీ నాన్నగారి 90th జయంతి సందర్భంగా ఒక 90 నిమిషాల పాటు శ్రీ నాన్నగారు చేసిన నామ జపం మరియు చిన్ని చిన్ని ప్రబోధనల యూట్యూబ్ లింక్స్ ఇక్కడ ఇవ్వబడినవి.

- వీడియో పేరు మీద క్లిక్ చేస్తే ఆ వీడియో ప్లే అవుతుంది.

- కేవలం ప్రబోధనలు చదవాలి అనుకునే వారు యూట్యూబ్ లింక్స్ తర్వాత ఇవ్వబడిన quotes చదవగలరు.

| Sl No. | వీడియో పేరు | నామం | టైమ్ |
|---|---|---|---|
| 1 | నారాయణ మంత్ర వైభవం | ఓం నమో నారాయణాయ | 0.46 |
| 2 | ధర్మాచరణ వైభవం | ఓం నమో నారాయణాయ | 1.24 |
| 3 | భగవాన్ పెద్ద సూరమ్మ తో చెప్పిన మాట | ఓం | 1.48 |
| 4 | భగవంతుని  కన్నా భిన్నంగా ఉషా ఉంటే, ఆ ఉషా ఎవరు? | ఓం | 3.33 |
| 5 | సాధన ఎలా చేయాలి? | అరుణాచల శివ | 1.39 |
| 6 | గురువు అంటే ఎవరు? | హరే కృష్ణ హరే హరే హరే రామ  హరే హరే | 0.56 |
| 7 | భగవంతుని  అనుగ్రహానికి  పాత్రులమవటానికి  చిట్కా | హరే రామ  హరే హరే  హరే కృష్ణ హరే హరే | 1.4 |
| 8 | బాడీ లాంగ్వేజ్ అంటే ఏమిటి ? | ఓం శాంతిః | 1.17 |
| 9 | అక్షరమణమాల  ద్విపదాలు Part1 | అరుణాచలశివ, హే భగవాన్ జై భగవాన్ ప్రియ భగవాన్ ప్రభు భగవాన్ | 4.3 |
| 10 | అక్షరమణమాల  ద్విపదాలు Part2 | అరుణాచలశివ, శివాయ నమః  శివాయ  నమః ఓం నమః  శివాయ | 4 |

| | | | |
|---|---|---|---|
| 11 | ఆకర్షణలు ఎప్పటిదాక తప్పవు? | ఓం శాంతిః | 2.45 |
| 12 | మనస్సుకి  అశాంతి ఎందుకు వస్తుంది? | ఓం | 1 |
| 13 | మన కర్మఫలదాత ఎక్కడ ఉన్నాడు? | ఓం | 2.2 |
| 14 | నిండు మనస్సుతో నామం చేసేవారిని<br>రామకృష్ణులు అనిన మాట | అచ్యుత అనంత గోవింద,  ఓం | 3.36 |
| 15 | నోటితో  చెప్పేది  శివపూజ, ఆచరణ లో చేసేది<br>శవపూజ | ఓం | 2.54 |
| 16 | బుద్ధి అసలు రాకుండా ఉండటంకన్నా<br>ఆలస్యంగా వచ్చినా మంచిదే | ఓం | 1.52 |
| 17 | కృష్ణుడు ఎందుకు దేవదేవుడు?<br>ఇష్టం ఉన్న చోట  నిష్ఠ వస్తుంది | హరే రామ  హరే హరే  హరే<br>కృష్ణ హరే హరే | 2.31 |
| 18 | ఓంకారం ఎందుకు శబ్ద బ్రహ్మం అయ్యింది?<br>పండితుడు ఓంకారం ఉచ్చరిస్తే  శ్రీ రామకృష్ణులు<br>ఏమన్నారు? | ఓం | 4 |
| 19 | గురువు జ్ఞాపకం రాకపోతే గురువు మనలను<br>వదిలేసాడా? | ఓం నమో భగవతే శ్రీ<br>రమణాయ | 1.25 |
| 20 | ప్రవచనాల లక్ష్యం ఏమిటి? | ఓం | 1.15 |

| | | | |
|---|---|---|---|
| 21 | బోధ యొక్క ప్రయోజనం? | ఓం | 1.27 |
| 22 | వ్యాస పూర్ణిమ మహత్వం | ఓం | 1.21 |
| 23 | జ్ఞానిని చూసాక కలిగే లాభం | ఓం | 1.21 |
| 24 | మాత్ర -అమాత్ర అంటే ఏమిటి? | ఓం | 2.23 |
| 25 | నామ రూపాలు అడ్డు వస్తే ఏమి చేయాలి? | ఓం | 3.2 |
| 26 | ఓంకారం  అంతరార్థం | ఓం | 3.54 |
| 27 | నిర్వాణ సుఖం కలిగినప్పుడు ఎలా ఉంటుంది? | ఓం | 1.11 |
| 28 | నారాయణ తత్త్వం | ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమఃశివాయ | 3.04 |
| 29 | మనోప్రవృత్తి లక్షణం | ఓం | 1.01 |
| 30 | జ్ఞానానికి కావలిసింది ఏమిటి? | ఓం | 1.11 |
| 31 | గురువు అనుగ్రహం లోనే సుఖ శాంతులు ఉన్నాయి | ఓం | 1.07 |
| 32 | మనస్సులో ఉన్నది ముఖంలో తెలుస్తుంది | ఓం శ్రీమ రామ్ రామాయ నమః | 2.49 |
| 33 | పుస్తకాల కంటే ఎక్కువ పాఠాలు నేర్పేది? | ఓం | 1.02 |
| 34 | సజ్జన సాంగత్యంలోని మైనస్ పాయింట్ | ఓం | 1 |
| 35 | ఈశ్వరుని దయ ఎలా కలుగుతుంది? | ఓం | 1.21 |

| | | | |
|---|---|---|---|
| 36 | భక్తి యొక్క ప్రయోజనం? | ఓం | 1.23 |
| 37 | భగవాన్ వంట యొక్క ప్రత్యేకత | అరుణాచల శివ | 1.29 |
| 38 | జగత్తులో ఎందుకు ఇంత గోల అనే ప్రశ్నకు భగవాన్ సమాధానం | అరుణాచల శివ | 1.27 |
| 39 | పని ఎలా చేయాలో స్వామిజీ మాటల్లో | ఓం నమో నారాయణాయ | 1.04 |
| 40 | మనం పాడై పోడానికి ఇదొక్కటే చాలు | ఓం | 1.05 |
| 41 | అజాగ్రత్త పనికి రాదు. | ఓం | 1.04 |
| 42 | రుద్రుడు ఎవరు? | ఓం నమో రుద్రాయ, ఓం నమః శివాయ | 1.52 |
| 43 | బాగుపడటం అంటే ఏమిటి | నారాయణ నామాలు | 2.24 |
| 44 | రుద్రాభిషేకం అంతరార్థం | ఓం నమో భగవతే రుద్రాయ | 1.56 |
| 45 | శ్రీ నాన్నగారికి బాగా ఇష్టమైన బాబా చెప్పిన మాట | ఓం శ్రీ సాయిరాం | 0.57 |
| 46 | భగవంతుడు ఎలా పని చేస్తున్నాడు | ఓం | 0.56 |
| 47 | శ్రీ నాన్నగారి విశ్వజనీన సందేశం | ఓం | 1.14 |
| 48 | బ్రతకడానికి  ఏది అవసరం? | ఓం | 1.25 |
| 49 | రూపాయలను మించిన భాగ్యం ఏమిటి? | ఓం | 1 |
| 50 | దేవుని ఉనికిని ప్రశ్నించే వాడి ఉనికి | ఓం | 0.54 |

| | | | |
|---|---|---|---|
| 51 | కుమారస్వామికి గురువైన గణపతి శాస్త్రిగారు | ఓం | 0.55 |
| 52 | సందేహాలు ఎప్పుడు పెరుగుతాయి? | ఓం | 0.46 |
| 53 | ఈశ్వర తత్త్వం ఎప్పుడు తెలుస్తుంది? | ఓం | 0.51 |
| 54 | జప ధ్యానాలు కుదరకపోతే ఏమిచేయాలి? | ఓం | 1.07 |
| 55 | గౌరవాల నిస్సారత | ఓం | 1.03 |
| 56 | భగవద్ నామ విశిష్టత | నారాయణ నామాలు | 1.2 |
| 57 | ఈశ్వరానుగ్రహం వల్లనే అలవాట్ల నుండి బయట పడగలం | ఓం | 1.14 |

Sadguru Sri Nannagaru

# CHANTINGS AND TEACHINGS QUOTES



- వ్యాసుడు అన్నాడు: నీ మనస్సులో ఎంత పెంట ఉన్నా నారాయణ స్మరణ చాలు ఆ పెంట కాల్చేయడానికి.

  ఓం నమో నారాయణాయ (Source: 20061212Jinnuru)

- మనం మోక్షానికి ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నామో, ధర్మానికి (జీవిత విధానం) కూడా అంతటి ప్రాముఖ్యత ఇస్తే, మోక్షం వద్దన్నా వచ్చి తీరుతుంది.

  ఓం నమో నారాయణాయ (Source: 20061212Jinnuru)

- నీ గుండెలో ఏముందో నీకు తెలుసు కదా. అదేదో తడుముకొని బయటకు తోలేయి.

  ఓం (Source: 20061212Jinnuru)

- Who is Usha? There is no Usha apart from God. If there is a Usha apart from God, who is Usha?

  ఓం (Source: 20061203Arunachalam)

- శరీరం అందంగా ఉండాలని ఎలా అనుకుంటున్నారో, మీ హృదయం లేక మనస్సు కూడా అంతే అందంగా ఉండాలని అనుకుంటూ, ఆ భావన తోటి సాధన చేయండి.

  అరుణాచల శివ (Source: 20061119Tanuku)

- మన మనస్సులోని వంకర్లను తీసేవాడే గురువు.

  హరే కృష్ణ హరే హరే హరే రామ హరే హరే (Source: 20061119Tanuku)

- జున్ను తినడం ఎలా ఆస్వాదిస్తారో, ఇంటికి వెళ్ళాక భగవంతుని మాటలు అలా ఆస్వాదించండి. అప్పుడు ఆయన అనుగ్రహానికి పాత్రులౌతారు.

  హరే కృష్ణ హరే హరే హరే రామ హరే హరే (Source: 20061119Tanuku)

- ఎవరికైనా  మీ  మీద ఇష్టంలేకపోయినా ఇష్టం ఉన్నట్లు కపటం మాటలు మాట్లుడుతూంటే, వాళ్ళ కళ్ళు ముక్కు నోరు చూస్తుంటే వాళ్ళ శరీరం  నిజం చెప్పేస్తుంది. దానిని body language అని అంటారు.

  ఓం (Source: 20061119Tanuku)

- చంటి పిల్లలను ఎత్తుకుంటే ఒకొకసారి తంతారు లేక దొడ్డికి వెళ్తారు. అప్పుడు ఆ తల్లి కింద పడేయదు. గురువు కూడా అంతే.

  అరుణాచలశివ, హే భగవాన్ జై భగవాన్ ప్రియ భగవాన్ ప్రభు భగవాన్ (Source: 20061003Narasapuram)

- నీ  దయ చూపించకపోతే , నీ ప్రేమ చూపించకపోతే, ఈ సంకెళ్లు భారాలు ఎవరు తొలగిస్తారు? నా తెలివితేటలతో ఈ సంకెళ్లు తెంపుకోగలనా? నా ప్రయత్నంతో ఈ సంకెళ్లు తెంపుకోగలనా? నీ శక్తిని చూపిస్తే కదా నువ్వు ఎంతటి వాడవని తెలిసేది.

  అరుణాచలశివ, శివాయ నమః శివాయ నమః ఓం నమః శివాయ (Source: 20061001Jinnuru)

- నీవెవరో  నీకు తెలిసేంత వరకు నిన్ను ఏదో ఒకటి ఆకర్షిస్తూనే ఉంటుంది.  నిజం నీకు అర్థం అయ్యేంతవరకు నిజం కాని దానిని నిజం అనుకోకుండా ఉండలేవు. తాడు తాడుగా కనపడేంతవరకు నీకు తాడు పాముగా కనపడటం మానదు.

  ఓం  (Source: 20061001Jinnuru)

- గౌడపాదుడు అంటాడు: బయట విషయాలు నిజం అనుకోవడం వల్ల నీ మనస్సుకి అశాంతి వస్తుంది.

  ఓం (Source: 20060911Magam)

- మన కర్మ ఫల దాత  ఎక్కడో ఉన్నాడు అనుకుంటాము. కాని  మన ఎముకల కంటే మాంసం కంటే సమీపంగా అంతర్యామిగా ఉన్నాడు.

  ఓం (Source: 20060910Godipalem)

- నిండు మనస్సుతో నామం చేసేవారిని శ్రీ రామకృష్ణులు: 'ఇంకెక్కడ ఉన్నాయిరా నీకు దోషాలు?' అని అనేవారు.

  అచ్యుత అనంత గోవింద, ఓం (Source: 20060902Akiveedu)

- నోటితో చెప్పేది  శివపూజ, ఆచరణ లో చేసేది శవపూజ. మన  జోడ్లకు ఉన్న విలువ కూడా మన శవానికి ఉండదు.

  ఓం (Source: 20060827Chintaparru)

- ఈశ్వరుని పైన  విశ్వాసం గాని, ఒక మంచి  పని చేయాలనే  బుద్ధిగాని, అసలు రాకుండా ఉండటంకన్నా ఆలస్యంగా వచ్చినా మంచిదే.

  ఓం (Source: 20060827Chintaparru)

- వెన్నె , నెయ్యి , పెరుగు, స్వీట్స్  పాలలోంచి ఎలావచ్చాయో సమస్త దేవతలు కూడా కృష్ణుడు అనే పాల నుండి వచ్చారు. గోపికలకు కృషుడి మీద ఎంత భక్తి ఉందో, హనుమంతునికి రాముని పైన ఎంత భక్తి  ఉందో, ఆ భక్తి మీకు మీ ఇష్ట దైవం మీద ఉంటే దానినే నిష్ఠ  అని అంటారు. ఇష్టం ఉన్న చోట నిష్ఠ వస్తుంది, నిష్ఠ ఉన్న చోట ముక్తి వస్తుంది.

  హరే రామ  హరే హరే  హరే కృష్ణ హరే హరే (Source: 20060807Jinnuru)

- పేరు ఒక వ్యక్తిని సూచించినట్లు, ఓంకారం బ్రహ్మం ని సూచిస్తుంది. అందుకే ఓంకారం శబ్ద బ్రహ్మం అయ్యింది. ఒక పెద్ద పండితుడు రామకృష్ణుని సమక్షంలో ఓంకారం ఉచ్చరిస్తే, శ్రీ

రామకృష్ణులు అన్నారంట: 'ఈ ఓంకారం దేనిని సూచిస్తుందో దానిని తెలుసుకున్నావా?' అంటే ఆ పండితుడి  నోట మాట రాలేదట.

ఓం (Source: 20060807Jinnuru)

- పది రోజులు గురువు జ్ఞాపకం రాకపోతే గురువు మనలను వదిలేసాడేమో అని మనకు అనిపించవచ్చు. కాని గురువు కాదు మనలను వదిలింది, మన బుద్ధే గురువుని వదిలేసింది.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ (Source: 20060711Jinnuru)

- మా ప్రవచనాల లక్ష్యం ఒక్కటే:  మీ శరీరానికి మరణం రాకముందే మీరు మోక్ష సుఖాన్ని పొందాలి.

ఓం ( Source: 20060711Jinnuru)

- బోధ అనేది శరీరానికి కాదు, మనస్సుకి. దేహం నేను అని మనస్సు అనుకుంటుంది. అలా అనుకోవడం ఊడకొట్టడానికే మనస్సుకు బోధ.

ఓం ( Source: 20060711Jinnuru)

- వ్యాసునికి నాలుగు ముఖాలు లేవు, అయినా వాడు బ్రహ్మదేవుడే. వ్యాసునికి నాలుగు చేతులు లేవు. అయినా వాడు నారాయణుడే.  వ్యాసునికి మూడు కళ్ళు లేవు. అయినా వాడు శివుడే. త్రిమూర్తుల యొక్క స్వరూపమే గురువు. అదే వ్యాసపూర్ణిమ.

ఓం ( Source: 20060628Jinnuru)

- జ్ఞానిని చూడకపోతే జ్ఞానికి నష్టం లేదు. చూసిన వారికి మంగళాలు లేక శుభాలు వస్తాయి.

ఓం (Source: 20060606Jinnuru)

- ఒక కాలం లో ఉండి మరొక కాలం లో పోయేవాటిని మాత్రలు అని అంటారు. ఈ మాత్రలు తోటి సంబంధం లేకుండా ఒక అమాత్ర నీ హృదయం లో ఉంది. అదే బ్రహ్మం. అది తెలుసుకోటానికే నువ్వు ఈ భూమి మీదకు వచ్చావు.

  ఓం (Source: 20060606Jinnuru)

- ఏవైనా నామరూపాలు మీ జ్ఞాన సముపార్జనకు అడ్డు వస్తూంటే, ఈ నామరూపాల్ని కల్పించింది అహంభావం అని అర్థం చేసుకొని, ఆ అహంభావం నుండి విడిపోండి.

  ఓం (Source: 20060521Palakol)

- పేరు లేని దేవుడికి పేరు పెట్టారు. ఆ పేరే ఓంకారం. ఓంకారం అనేది nameless name; పేరు కాని పేరు; నామం కాని నామం.

  ఓం (Source: 20060521Palakol)

- నీవు మహాజ్ఞానివైనా సరి, ఆదర్శం కోసం, నీవు సజీవంగా ఉన్నంత కాలం, యజ్ఞ దాన తపస్సులను విడిచిపెట్టకు.

  ఓం (Source: 20060521Palakol)

- నిర్వాణ సుఖం కలిగినప్పుడు ఎటు చూసినా సుఖమే, ఎటు చూసినా శాంతే, ఎటు చూసినా ఆనందమే. దేహం బతికి ఉన్నా ఆనందం, దేహం చనిపోయినా ఆనందం.

  ఓం (Source: 20060517Gummuluru)

- ఎప్పుడూ ఉండేవాడు, అంతటా వ్యాపించినవాడే వాసుదేవుడు. వాడే నారాయణుడు, వాడే సర్వేశ్వరుడు, వాడే మన యజమాని, వాడే మన భర్త.

  ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమఃశివాయ (Source: 20060511Bhimavaram)

- భగవంతుడు మీకు కేటాయించిన పని ఇష్టంగా చేయండి, అయిష్టంగా చేయొద్దు. అలా చేస్తూంటే కొత్త వాసనలు రావు, పాత వాసనలు పోతాయి.

  ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమఃశివాయ (Source: 20060511Bhimavaram)

- మనం చెవులతో ఏదైతే వింటున్నామో, కళ్ళతో ఏదైతే చూస్తున్నామో, మనస్సుతో ఏదైతే ఆలోచిస్తున్నామో, అదే అవుతాము.

  ఓం (Source: 20060428Vijayawada)

- మీకు ఆత్మజ్ఞానం కావాలంటే మీరు పైపైకి  ఎగిరి పడటం కాదు, లోపల తూకం పెరగాలి, లోపల యొక్కలోతులు పెంచుకోవాలి.

  ఓం (Source: 20060419Jinnuru)

- ఎవరింటికి వెళ్లి చూసినా ఏముంది ఈ లోకం లో? యజ్ఞాల్లో ఏముంది? యాగాల్లో ఏముంది? దానాల్లో ఏముంది? ధర్మాల్లో ఏముంది? ఇష్టాల్లో ఏముంది? అయిష్టాల్లో ఏముంది? ఒక్క గురువు అనుగ్రహం లోనే, ఈశ్వరానుగ్రహంలోనే,  సుఖం ఉంది శాంతి ఉంది.

  ఓం (Source: 20060412Bhimavaram)

- ఆంజనేయ స్వామిని పిలిచి రాముడు అన్నాడు: 'నందిగామలో ఉన్న భరతుని దగ్గరికి వెళ్లి రాముడు వస్తున్నాడు అన్న వార్త చెప్పు. అప్పుడు భరతుని ముఖం చూడు. భరతుడు ఆనందిస్తే వెళ్ళుదాము లేకపోతే భారతునికే రాజ్యం వదిలేద్దాము.

  ఓం శ్రీమ రామ్ రామాయ నమః (Source: 20060406Palakoderu)

- పుస్తకాలు నేర్పే పాఠాలు కంటే జీవితం నేర్పే పాఠాలు ఎక్కువ ఉంటాయి.

  ఓం (Source: 20060330Jinnuru)

- సజ్జన సాంగత్యంలో మైనస్ పాయింట్ ఏమిటి అంటే విడిపోయినప్పుడు ఎంతో కొంత దుఃఖం వస్తుంది.

  ఓం (Source: 20060326Pathepuram)

- ఈశ్వరుని పట్ల నీవు శరణాగతి చేస్తే ఈశ్వరునిలోని దయ నీ పట్ల వర్షిస్తుంది.

  ఓం (Source: 20060322Gundugolanu)

- ఆకలి పోగొట్టుకోడానికి అన్నం ఎలా అవసరమో, రోగం పోగొట్టుకోడానికి మందులు ఎలా అవసరమో, గుణాల నుండి బయట పడటానికి మనకు భక్తి అవసరం.

  ఓం (Source: 20060322Gundugolanu)

- మామూలు వంటలు బాగానే వండేస్తున్నావు; అదీ కాక ఈ నేనుని ముక్కలు ముక్కలుగా చేసి, డాకలో పోసి, వండేసి, ఈ అరుణాచలేశ్వరునికి అన్నముగా పెట్టడం కూడా నేర్చుకున్నావయ్యా నువ్వు.

  అరుణాచల శివ (Source: 20060309Chinchinada)

- ఏమిటి జగత్తులో ఎందుకు ఇంత గోల? అని ఒక భక్తుడు భగవాన్ని ప్రశ్నిస్తే, భగవాన్ అన్నారు: 'గోల ఉందని ఎవరు అంటున్నారో వాడిని తెల్సుకోడానికే ఈ గోల'.

  అరుణాచల శివ (Source: 20060309Chinchinada)

- పని ఎలాగైనా తప్పదు కదా, అందుకే మీరు చేసే పనిని ప్రేమతో చేయండి, హితముగా చేయండి, ఏకాగ్రతతో చేయండి.

  ఓం నమో నారాయణాయ (Source: 20060302Bhimavaram)

- మీకు వెయ్యి ఏకారముల పొలం ఉంటే వంద చెడ్డ అలవాట్లు అక్కర్లేదు, పేకాట అనే చిన్న చెడ్డ అలవాటు చాలు ఆ వెయ్యి ఎకరాలు ఆర్పేయడానికి. శరీరం చనిపోటానికి వెయ్యి రోగాలు అక్కర్లేదు ఒక్క రోగం చాలు. మనం పాడైపోటానికి , మన మనస్సు కుళ్ళిపోటానికి, పెద్ద పెద్ద చెడ్డ అలవాట్లు అక్కర్లేదు; మనం చేసిన మంచి పనులు అందరూ గుర్తించాలి అని అనుకుంటే, అదొక వాసన కింద పడిపోయి సుబ్బరంగా పతనం అయిపోతాము.

  ఓం (Source: 20060302Bhimavaram)

- అజాగ్రత్త పనికి రాదు. ఏదో చిన్న తలంపే కదా అని అశ్రద్ధగా ఉండకండి. కుండలోని నీరు బయటకు పోడానికి చిన్న బొర్రు చాలు. పాడై పోడానికి చిన్న చెడ్డ తలంపు చాలు.

  ఓం (Source: 20060302Bhimavaram)

- రుద్రుడు ఏడుపు కారణాన్ని తొలగిస్తాడు, ఏడుపును కూడా తొలగిస్తాడు. ఏడ్చే వాడిని ఊరక పెట్టేవాడే రుద్రుడు.

  ఓం నమో రుద్రాయ, ఓం నమః శివాయ (Source: 20060302Bhimavaram)

- ఈ సృష్టి అంతా నడిపే వాడు నారాయణుడు. మనం కూడా ఆయనలోనే ఉన్నాం. నరుడికి గమ్యం నారాయణుడు. అసలు నారాయణుడు అనేవాడు ఒకడున్నాడు అనే గుర్తింపు కలిగితే అదే బాగుపడటం.

  నారాయణ నామాలు (Source: 20060302Bhimavaram)

- రుద్రాభిషేకం అంతరార్థం: నేను నిన్ను నీళ్ల తో కడుగుతున్నాను, ఓ శివ, రుద్ర. నా బుద్ధిలోని దోషాలను నీ దయతో కడుగు.

  ఓం నమో భగవతే రుద్రాయ (Source: 20060226Chintaparru)

- సాయిబాబా అన్నారు: 'మీరంతా ఏ బ్రహ్మ జ్ఞానం కోరుకోవాలని నేను అనుకుంటున్నానో, అది ఎదో ఒక రోజు కోరుకుంటారని, మీ చిల్లర కోరికలు నెరవేరుస్తున్నాను.'

  ఓం శ్రీ సాయిరాం (Source: 20060220Ganapavaram)

- భగవద్గీత లో కృష్ణుడు అంటాడు: 'ఓ అర్జున, ఓ ధనుంజయ, నాకేమీ అక్కర్లేదు. అయినా చూడు ఎంత పని చేస్తున్నానో. ఇది రాత్రి అని తెలియడం లేదు, పగలు అని తెలియడం లేదు. చేసే పని కూడా సంతోషంగా చేస్తున్నాను గాని ఏడుస్తూ చేయడంలేదు'.

  ఓం (Source: 20060220Ganapavaram)

- మీకు, నాకు, దేవతలకు, అందరికీ ఆధారంగా ఉన్న వస్తువు, అందరికీ వెలుతురునిచ్చే వస్తువు, ఉన్నది ఒక్కటంటే ఒక్కటే. మీకు ఇష్టమైన ఏ నామ రూపాల ద్వారా అయినా సరి, లోపలికి ప్రవేశించండి. ఎందుకంటే లోపల ఉన్న పదార్థం ఒక్కటే,  పిండి ఒక్కటే, సత్యం ఒక్కటే. మీరు ఏ ముఖం లోంచి లోపలికి వెళ్లినా బ్రహ్మం లోకి వెళ్ళవల్సిందే.

  ఓం (Source: 20060220Ganapavaram)

- మీరు శ్వాస మీద ఆధారపడి బతకకండి; మీరు విశ్వాసం మీద ఆధారపడి బతకండి.

  ఓం (Source: 20060212Mupparthipadu)

- రూపాయలే భాగ్యం అనుకోవద్దు, వినడం కూడా భాగ్యమే. శ్రవణం కూడా సంపదే. శ్రవణం కూడా భాగ్యమే. భగవాన్ అనేవారు: మీకు అర్హత లేకపోతే, మీరు లోపల ముగ్గి ఉండకపోతే, చెవులు ఉన్నా వినరు, కళ్ళు ఉన్న చూడరు. ఓం (Source: 20060210Undurru)

- దేవుడు ఉన్నాడని చెప్పినా , దేవుడు లేడని చెప్పినా, చెప్పేవాడు అసలు ఎప్పుడూ లేడని తెలుసుకో. ఉన్నాడు అని అనుకున్నప్పుడు కూడా వాడు లేడు.

  ఓం (Source: 20060205Bhimavaram)

- కుమారస్వామిని ప్రార్థిస్తూ గణపతి శాస్త్రిగారు అన్నారు: 'కోరికలు ఉండకూడదు అని మాకు చెబుతున్నావు కాని భక్తులను అనుగ్రహించాలి అనే కోరిక నీవు విడిచిపెట్టకు'.

  ఓం (Source: 20060205Bhimavaram)

- శ్రద్ధ తగ్గుతూ ఉంటే సందేహాలు పెరిగిపోతూ ఉంటాయి.

  ఓం (Source: 20060205Bhimavaram)

- ఈశ్వరుడే జ్ఞానదాత, ఆయనే కాంతిదాత, ఆయనే మోక్షదాత, ఈశ్వరుడే సర్వస్వం, ఈశ్వరుడే అంతటా ఉన్నాడు, ఈశ్వరుడికి అన్నీ తెలుసు- అని ఎప్పుడు తెలుస్తుంది? ఈశ్వరుడిని తెలుసుకున్నాక తెలుస్తుంది.

  ఓం (Source: 20060130Jinnuru)

- భగవద్గీత లో కృష్ణుడు అన్నాడు: 'నా రూపాన్ని ధ్యానం చేయలేకపోతే, నా నామాన్ని స్మరించలేకపోతే, మీరు మొత్తానికే సాధన విడిచిపెట్టకండి. నాకు ఇష్టమైన చిన్న చిన్న పనులైనా చేయండి. వాటిని సాకుగా పెట్టుకుని మిమ్మల్ని అనుగ్రహిస్తాను'.

  ఓం (Source: 20060130Jinnuru)

- రోడ్ మీద దుమ్మంతా పోగేసుకోవడం, ఆ దుమ్ముని గౌరవం అనుకోవడం, గౌరవం అనుకోని మన అహంకారాన్ని సంతృప్తి పరచుకోవడం, ఇలా సంతృప్తి పరచుకొంటూ చచ్చిపోవడం- ఇది మనం చేసే పని. ఓం (Source: 20060126Tadinada)

- భగవంతుని అన్ని పేర్లు మంత్రాలే. అందులో మన మనస్సుని నానపెట్టుకోవాలి. నాన పెట్టుకుంటే మనస్సు కరిగిపోతుంది. మనస్సు ఎప్పుడైతే కరిగిపోయిందో, ఏ వస్తువులో సుఖం ఉందో, ఆ వస్తువు నీకు స్వరూపంగా వ్యక్తం అవుతుంది.

  నారాయణ నామాలు (Source: 20060121Malkipuram)

- పెద్ద పెద్ద అలవాట్లే కాదు, సిగరెట్ కాల్చడం వంటి చిన్న చిన్న అలవాట్లు కూడా ఈశ్వరానుగ్రహం లేకుండా బయటకు రాలేము. మన అలవాట్లే మనకున్న మానసిక వ్యాపారం. ఈ మానసిక వ్యాపారం వల్లనే పునర్జన్మలు వస్తున్నాయి. మానసిక వ్యాపారం ఆగిపోతే మనస్సు ఆత్మలో విలీనం అయిపోతుంది.

  ఓం (Source: 20060108Chinchinada)